VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 29 ఆదివారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 163

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్

తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు



2లో

# సంక్రాంతి నుంచి రైతు భరోసా



### సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

### రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు

### రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్: సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా

ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు.



# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

### నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

### ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు

### కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ:** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం

- మిగతా 2వ పేజీలో

## మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం


సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు

గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు

తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ



## బిసిలపై మొసలి కన్నీరు ఆపండి



2లో

లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం

ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

## బొకేల బదులు.. పుస్తకాలు ఇవ్వండి

### బుక్ఫెయిర్ సందర్శించిన గవర్నర్



హైదరాబాద్: శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్త కాలు ఇవ్వాలని తెలం గాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శని వారం ఆయన హైదరా బాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లా డారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు

చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం

అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్



2లో

## ఫార్ములా ఈ-రేసు కేసు కెటిఆర్‌కు ఇడి నోటీసులు



హైదరాబాద్: ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

## నితీశ్.. తగ్గేదే లే

శతక్కొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం



మెల్‌బోర్న్, తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు. సుందర్‌తో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన నితీశ్ సెంచరీ సమయంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను భారత్ కోల్పోయింది. చివరి వికెట్‌గా సిరాజ్ మాత్రమే ఉన్నాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో నితీశ్ 99 పరుగుల మీద ఉండటం.. కమిన్స్, బోలాండ్ కట్టుదిట్టంగా బంతులేయడంతో అభిమానుల్లో ఆందోళన రేగింది. అయితే, సిరాజ్ చక్కటి డిఫెన్స్‌తో ఆడి నితీశ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. బోలాండ్ బౌలింగ్‌లో బౌండరీతో సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అభినందిస్తూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. నితీశ్‌తోపాటు సుందర్ (50) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన అతడు హాఫ్ సెంచరీ సాధించాడు. క్రీజ్‌లో పాతుకుపోయిన సుందర్ 146 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. అతడి కెరీర్‌లో ఇది నాలుగో హాఫ్ సెంచరీ. సెంచరీ హీరో నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. నాథన్ లైయన్ బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 8వ వికెట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. నితీశ్ సెంచరీ పూర్తయ్యాక బ్యాడ్‌లైటింగ్ కారణంగా ఆట నిలిచిపోయింది. అప్పటికి భారత్ స్కోరు 358/9. క్రీజ్‌లో నితీశ్ (105?), సిరాజ్ (2) ఉన్నారు. ఇంకా భారత్ 116 పరుగులు వెనకబడి ఉంది. అయితే, వర్షం వచ్చేయడంతో పిచ్‌ను కవర్లతో సిబ్బంది కప్పేశారు. ఎంతకీ తగ్గకపోవడంతో ఆటను నిలిపేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో మూడో రోజు ఆట ముగిసింది. ఇవాళ భారత్ నాలుగు వికెట్లను కోల్పోయి 193 పరుగులు రాబట్టింది.

# శాసనసభ ప్రత్యేక సమావేశం




హైదరాబాద్: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌కు శాసనసభ ఘనంగా నివాళులర్పించనుంది. దీని కోసం ఈ నెల 30న ప్రత్యేకంగా సమావేశమవుతోంది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఎమ్మెల్యేలకు శనివారం లేఖల ద్వారా సమాచారం ఇచ్చారు. శాసనసభ నాలుగో విడతలో రెండో సమావేశంగా దీన్ని నిర్వహిస్తున్నట్లు.. ఎమ్మెల్యేలందరూ హాజరు కావాలని కోరారు. శాసనసభ కార్యకలాపాల నిర్వహణ నియమాల విధానంలోని 16 నియమం కింద గల రెండో నిబంధన ప్రకారం తనకున్న అధికారాల మేరకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సోమవారం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి వెల్లడించారు. మాజీ ప్రధాని మన్మోహన్ మృతిచెందిన నేపథ్యంలో రాష్ట్రంలో ఏడు రోజులు సంతాపదినాలను పాటించాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంతాపదినాల్లోనే శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ శీతాకాల సమావేశాలు ఇదే నెలలో 9 నుంచి 21వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే.

సంతాప తీర్మానం ప్రవేశపెట్టనున్న సీఎం

సోమవారం జరిగే సమావేశంలో మన్మోహన్‌సింగ్ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఆచార్యునిగా, ఆర్థికవేత్తగా, యూజీసీ ఛైర్మన్‌గా, ఆర్‌బీఐ గవర్నర్‌గా, ప్రణాళిక మండలి ఉపాధ్యక్షునిగా, దేశ ఆర్థికమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలను పేర్కొననున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రధానిగా మన్మోహన్ అందించిన సహకారంపైనా చర్చించి ఆయన మృతికి సంతాపం తెలియజేయనున్నారు.

మంత్రిమండలి సమావేశం వాయిదా

శాసనసభ ప్రత్యేక సమావేశం దృష్ట్యా ఈ నెల 30న జరగాల్సిన మంత్రిమండలి సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది. గతంలోనే ఈ సమావేశం ఖరారైనా.. సంతాపదినాలు అయినందున దానిని నిర్వహించరాదని నిర్ణయించింది. జనవరి మొదటి వారంలో మంత్రిమండలి సమావేశం నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

## మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లీలోని నిగమ్ బోథ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి
లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత



భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు.

1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు
జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు.

అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకె గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు.



శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## అన్నా వర్సిటీలో విద్యార్థిపై అత్యాచారం

చెన్నై: అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఘటనపై దర్యాప్తు కోసం మహిళా పోలీస్ అధికారిణులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. అలాగే బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఆదేశించింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రతిపక్షాలు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాగా, ఈ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి బదిలీ చేయాలంటూ మద్రాస్ హైకోర్టు పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఎస్ఎం సుబ్రమణ్యం, జస్టిస్ వీ లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై శనివారం విచారణ జరిపింది. కేసు దర్యాప్తు కోసం ముగ్గురు మహిళా ఐపీఎస్ అధికారిణులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది. బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే బాధిత విద్యార్థిని చదువు ప్రభావితం కాకుండా చూడాలని, అన్నా యూనివర్శిటీ ఆమె నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది.

## బిసిలపై మొసలి కన్నీరు ఆపండి

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు శారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన ముసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. అగ్రకులాల చెప్పు చేతల్లో ఉద్యమాలు చేయాల్సిన కర్మ బీసీలకు లేదన్నారు. లిక్కర్ కేసును జనం దృష్టి మళ్లించడానికి కవిత బీసీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు గుప్పించారు. లిక్కర్ దందాలో ఆరు నెలలు జైల్లో ఉండొచ్చిన కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నారని.. బీసీ రిజర్వేషన్లు పెంచేది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.'కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు. గిరిజనులు, మైనార్టీలకు12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అప్పుడు బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. పదేళ్లలో బీసీలను ఏనాడు పట్టించుకోలేదని.. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీ కార్పొరేషన్‌తో పాటు ఇతర కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదన్నారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను ఎందుకు ఆహ్వానించలేదని మరో ప్రశ్న వేశారు. కులగణనపైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు పాల్గొనలేదని అన్నారు. సామాజిక, ఉపాధి, విద్యా, రాజకీయంగా బీసీ వాటా కులగణనతో తేలిపోతుందని... దానికి అనుగుణంగా వాటా దక్కుతుందన్నారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదన్నారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె
డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారని.. సభ నిర్వహించడానికి కవిత ఎవరు అంటూ విరుచుకుపడ్డారు. కవిత నాయకత్వంలో జరిగే సభకు బీసీలు ఎవరూ హాజరుకావొద్దని పిలుపునిచ్చారు.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్



హైదరాబాద్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్‌ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్ లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నారు. బంజారాహిల్స్ పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్‌లలో తనిఖీలు చేశారు.

ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్‌లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్‌లో తనిఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్ లోని మూన్స్ ÷న్ పబ్, జూబ్లీహిల్స్ లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు.పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్‌లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో డ్రగ్స్ నిర్ములన లక్ష్యం గా ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.

## నితీశ్.. తగ్గేదే లే

మెల్‌బోర్న్, తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు. సుందర్‌తో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన నితీశ్ సెంచరీ సమయంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను భారత్ కోల్పోయింది. చివరి వికెట్‌గా సిరాజ్ మాత్రమే ఉన్నాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో నితీశ్ 99 పరుగుల మీద ఉండటం.. కమిన్స్, బోలాండ్ కట్టుదిట్టంగా బంతులేయడంతో అభిమానుల్లో ఆందోళన రేగింది

. అయితే, సిరాజ్ చక్కటి డిఫెన్స్‌తో ఆడి నితీశ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. బోలాండ్ బౌలింగ్‌లో బౌండరీతో సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అభినందిస్తూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. నితీశ్‌తోపాటు సుందర్ (50) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన అతడు హాఫ్ సెంచరీ సాధించాడు. క్రీజ్‌లో పాతుకుపోయిన సుందర్ 146 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. అతడి కెరీర్‌లో ఇది నాలుగో హాఫ్ సెంచరీ. సెంచరీ హీరో నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు.

## కొత్త ఏడాదిలో మరింత దూకుడు

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు
ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా



సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.

'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపాలక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు.

'27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది.

## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

హైదరాబాద్: దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు.

ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

÷ాష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి
వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఘనంగా ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ప్రారంభం

విజయవాడ: మాతృ భాషను భవిష్యత్తు తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా.. ప్రపంచ ఆరో తెలుగు రచయితల మహాసభలు విజయవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు వీరు తెలుగు తల్లి విగ్రహానికి అంజలి ఘటించారు. ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్, విశ్వహిందీ పరిషత్తు జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఈనాడు ఏపీ సంపాదకుడు ఎం. నాగేశ్వరరావు, తెలంగాణ శాసనమండలి సభ్యుడు, కవి గోరటి వెంకన్న, సినీ గేయ కవి భువనచంద్ర, ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు మహాసభల్లో పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగు మహనీయుల ఫొటో ప్రదర్శనను అతిథులు తిలకించారు.నగరంలోని కె.బి.ఎన్.కళాశాల ప్రాంగణంలో నేటి నుంచి రెండు రోజులపాటు జరిగే ఈ వేడుకల కోసం దేశవిదేశాల నుంచి 1500 మందికి పైగా కవులు, రచయితలు, భాషాభిమానులు తరలివచ్చారు. పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణంలోని చెరుకూరి రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలనూ.. సదస్సులు, కవితా, సాహిత్య సమ్మేళనాల కోసం సిద్ధం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా ఉండాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, డిసెంబర్ 28:**






ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా, నాణ్యతతో, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పారిశుధ్యం, త్రాగు నీరు, ఇంటి పన్ను వసూళ్లు, సి.సి. చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ వాయిదాల చెల్లింపులు, కంపోస్టు ఎరువుల తయారు, భవన నిర్మాణాల అనుమతులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, వనమహోత్సవం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, మహిళా శక్తి, అంశాలపై ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతున్నదని, జనవరి 3 లోగా సర్వే పూర్తిచేయాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సర్వే తీరును పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో 2,38,682 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 1,39,194 సర్వే జరిగిందని, 62 శాతం మేర సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. మురికి కాల్వల్లో చెత్తతో నీరు రోడ్లపైకి రాకుండా శుభ్ర పరచాలని తెలిపారు. దోమల వ్యాప్తి నివారణకై పిచికారి చేయాలనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, ఏమైనా లీకేజి ఉంటే ముందుగా శరచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిపన్ను వసూళ్లు చేయాలని వచ్చే జనవరి లోగా 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని తెలిపారు. సి.సి.చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు కిస్తీలు చెల్లించాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ ద్వారా కంపోస్టు ఎరువును తయారు చేయాలని, అట్టి ఎరువును అవసరం మేరకు వినియోగించుకొని , మిగతాది విక్రయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు, లే అవుట్ అనుమతులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవ్వాలని, 45 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వణమహోత్సవం కార్యక్రమం క్రింద బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేసి, విత్తనాలు నాటాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించాలని, లేబర్ మొబైలైజేషన్ చేయాలని అన్నారు. వంద రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి క్రింద ఋణాలు మంజూరు చేయడం, తీసుకున్న రుణాలను వసూళ్లు చేయాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనం లను పరిశీలించి మొక్కల ఎదుగుదలకు వాటరింగ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మిషన్ భగీరథ, గృహ నిర్మాణం, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, గ్రామీణాభివృద్ధి అధికారులు, పాల్గొన్నారు.

# యాచకులకు దుప్పట్ల పంపిణీ.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 28:**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో శనివారం నిజామాబాదు నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా,వర్ని రోడ్డులలో ఉన్న హనుమాన్ మందిరాల వద్ద యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ.. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం క్లబ్ ఆద్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా రెండు హనుమాన్ మందిరాల వద్ద దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్, కార్యదర్శి చెన్న రవీందర్, కోశాధికారి పి.రాఘవేందర్, పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్, ఇరుమల శివలింగం, ప్రోగ్రాం చైర్మెన్ అంకం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంకప్ టోర్నమెంట్ లో జిల్లా మహిళ జట్టు మూడవ స్థానం.

## - జిల్లా సెపక్ తక్రా ప్రధాన కార్యాదర్శి గాధరి సంజీవరెడ్డి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 28:**




హన్మకొండ లోని డి ఎస్ ఏ మైదానం లో జరుగుతున్నా సిఎం కప్ సెపక్ తక్రా టోర్నమెంట్ లో జిల్లా మహిళ ల జట్టు మూడవ స్థానం సాధించందని జిల్లా సెపక్ తక్రా ప్రధాన కార్యాదర్శి గాధరి సంజీవరెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పదమూడు జట్లు పాల్గొనగ నిజామాబాదు మూడవ స్థానం సాధించింది. జట్టులో, రిక్కీ రెడ్డి, లక్కీ రెడ్డి మంచి ప్రతిభను కనబర్చారు.జట్టు కోచ్, మేనేజర్ లు గా చామ కూర భాగరెడ్డి, సంజీవ రెడ్డి వ్యవరించారు.

# అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తాం.

**అద్దె పెంచమన్నందుకే కోర్టు నోటీసులు.**

**అభివృద్ధికి అందరూ సహకరించాలి.**

**బాపూజీ వచనాలయం పాలకవర్గం అధ్యక్షుడు భక్తవత్సలం(ఢిల్లీ).**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 28:**



బాపూజీ వచనాలయంలో జరుగుతున్న పనుల్లో ఎక్కడైనా అవినీతిని నిరూపిస్తే తమ పదవులకు రాజీనామా చేస్తామని బాపూజీ వచనాలయం పాలకవర్గం అధ్యక్షుడు భక్తవత్సలం(ఢిల్లీ) అన్నారు. శనివారం వచనాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాపూజీ వచనాలయాన్ని డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో రూ.3కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడ కూడా అవినీతి లేకుండా పనులు సాగుతున్నాయని, కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. వచనాలయానికి సంబంధించి అద్దె వసూళ్ల ద్వారా వచ్చిన డబ్బులు, షబ్బీర్ రూ.25 లక్షల ఫండ్ ఇచ్చారని, వాటితో పనులు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎంపీ అర్వింద్ రూ.5 లక్షలు ఇచ్చేందుకు హామీ ఇచ్చారన్నారు. వచనాలయానికి ఎకరం 16 గుంటల భూమి ఉందన్నారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న బకాయిల వసూళ్లకు ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. అద్దె పెంచమన్నందుకే కొంత మంది కోర్టు నోటీసులు పంపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం ఉపాధ్యక్షులు బీడీ దాస్, భోగ అశోక్, కార్యదర్శి మీసాల సుధాకర్, సంయుక్త కార్యదర్శులు అల్లోల్ల సాంబయ్య, దత్తాద్రి, కోశాధికారి గంగాధర్ రావు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థుల “సమర శంఖారావం” పోస్టర్ ఆవిష్కరణ.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 28:**

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్, హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ను బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్ లు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి సుమారుగా 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఏ విధంగా అయితే స్కాలర్షిప్లు విడుదల చేస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, బీసీ గురుకులకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలలో రిజర్వేషన్లను అమలు చేయాలని, పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్

మంజూరు సంఖ్యను పెంచాలని, హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనీ అన్ని జిల్లాల బీసీ విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బీసీ విద్యార్థుల సమర శంఖారావాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివేని సంతోష్ కుమార్ తో పాటు నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, కరిపే రవింధర్, కొయ్యాడ శంకర్, దర్శనం దేవేందర్, చంద్రమోహన్, శ్రీలత, మురళి, బాలన్న, చంటి, మాధవ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు.

**న్యాక్ లో బి ప్లస్ ప్లస్ గ్రేడ్.**

**సంతోషం వ్యక్తం చేసిన విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ యం. మారయ్య గౌడ్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 28:**




జిల్లా కేంద్రంలో గత 32 సంవత్సరాలుగా డిగ్రీ విద్యార్థులకు విద్యా బోధనలో బ్రాండ్ ఇమేజీ సాధించిన ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు లభించింది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ఒకేఒక్క కళాశాల ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ కు మాత్రమే న్యాక్ అక్రిడేటెడ్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ ను సాధించిందని ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ యం. మారయ్య గౌడ్ తెలిపారు. ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మారయ్య గౌడ్ మాట్లాడారు. న్యాక్ నుంచి ఎస్ఎస్ఆర్ కళాశాలకు న్యాక్ గుర్తింపులో గ్రేడ్ బి ప్లస్ ప్లస్ దక్కించుకుందని ఆన్లైన్ లో మేయిల్ వచ్చినట్లు తెలిపారు. ఈ నెల చివరిలో వారంలో న్యాక్ టీం సభ్యులు ఎస్ఎస్ఆర్ కళాశాలను సందర్శించి విద్యా బోధన, వసతులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించిందని తెలిపారు. న్యాక్ గుర్తింపు కోసం ఎడాధి క్రితం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా న్యాక్ టీం సందర్శించి వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా తమకు న్యాక్ గుర్తింపు లభించిందని తెలిపారు.

గత మూడు దశాబ్దాలకు పైగా ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థలను విద్యార్థులు, తల్లితండ్రులు, ప్రజలు అధరించడం వలననే న్యాక్ గుర్తింపు కోసం ప్రయత్నం చేసి కళాశాలలో సకల సౌకర్యాలు ఎర్పాటు చేశామ న్నారు. న్యాక్ గుర్తింపు కలిగిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ఎస్ఎస్ఆర్ రేండవది అని తెలిపారు. ఒక్క గిరిరాజ్ కు మాత్రమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గుర్తింపు ఉందని తెలిపారు. న్యాక్ గుర్తింపు కలిగిన డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు భవిష్యత్తు భాగుంటుం దని అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ప్రిన్సిపాల్ లత గౌడ్, డైరెక్టర్ హర్షిత్ గౌడ్ తదితరులు ఉన్నారు.




# మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

**సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు**

**దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ**

**ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు**

**పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?**

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్ఠా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు.


ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందునుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు...రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నాన్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్ఠా ముఖర్జీ ప్రశ్నించారు. తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ (అచిఅ) సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండిపడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణించారు. ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించకపోవడంపై శర్మిష్టా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహించలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్రపతి కెఆర్ నారాయణన్‌కు నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విషయంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమించదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వహించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భైతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.

# మానవ హక్కుల నేత "మాధవరావు అస్తమయం"

- ప్రగతి శీల ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచిన సీనియర్
- న్యాయవాది గొర్రెపాటి మాధవరావు.
- బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా కోర్టులోనూ వాదనలు.
- పరిశోధన కోసం భౌతిక కాయం మెడికల్ కాలేజ్ కు అప్పగింత.
- మానవ హక్కుల ఉద్యమానికి తీరని లోటు.
- ప్రజా సంఘాల నాయకుల వెల్లడి.
- న్యూ డెమోక్రసీ పార్టీ ఘన నివాళి.

## మానవ హక్కుల నేత

గొర్రెపాటి మాధవ రావు శనివారం తెల్లవారు జామున కన్నుమూశారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్, మానవ హక్కుల వేదిక ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవ రావు (67) ఉదయం గుండె జబ్బుతో తుది శ్వాస విడిచారు. భౌతికకాయం ప్రజల సందర్శనార్థం నగరంలోని ఆయన స్వగృహం ఎల్లమ్మ గుట్ట నిజామాబాద్ నందు ఉంచారు. మాధవ రావు భౌతికకాయాన్ని ఆదివారం నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు విద్యార్థుల పరిశోధనల కోసం అందజేయనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. "తాను చనిపోయిన తన కళ్ళు ఇతరులకు ఉపయోగపడాలని" తాను బ్రతికి ఉన్నప్పుడు ఎప్పుడు చెప్పే వారని, ఆయన కోరిక మేరకు లయన్స్ క్లబ్ వారికి నేత్రాలను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 28:**

మానవ హక్కుల యోధుడు గొర్రెపాటి మాధవ రావు 1957 మార్చి 4 న శకుంతలమ్మ, కోటేశ్వర రావు దంపతులకు గుర్నాథ్ పాలెం, రేపల్లె తాలూకా , గుంటూరు జిల్లాలో జన్మించారు. మొత్తం ఆరుగురు అన్నదమ్ముల లో మాధవరావు మూడవ వాడు. తనకు భార్య మీనా సహానీ, కూతుర్లు మానస, ఆదిత్య మధుమిత్ ఉన్నారు. వారి తల్లిదండ్రులు 1957, జూన్ లో తెలంగాణకు వలస వచ్చారు. బస్వాపూర్ గ్రామంలో స్థిరపడ్డారు.

బాల్యం ప్రాథమిక విద్యాభ్యాసం ఎత్తొండ లో జరిగింది. హై స్కూల్ విద్య కోటగిరి లో జరిగింది. అక్కడే పిడిఎస్ యు నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తో పరిచయం అయ్యింది. తర్వాత ఇంటర్మీడియట్ విద్య బాన్సువాడ లో జరిగింది. ఆ సందర్భంలోనే ప్రగతిశీల ఉద్యమాల గురించి నిరంతరం చర్చించేవారు. తదనంతరం ఉన్నత విద్య కోసం హైదరాబాద్ సిటీ కాలేజీ లో చేరారు. ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ లో లాయర్ విద్యను అభ్యసించారు. అదే సమయంలో ప్రగతిశీల ఉద్యమాలలో భాగస్వామి అయ్యారు. పిడిఎస్ యు మాస పత్రిక "విజృంభణ", సీపీఐ (ఎంఎల్) పక్ష పత్రిక "విమోచన" పత్రికలకు సంపాదక వర్గంగా 3 సం. ల పాటు పూర్తికాలం పనిచేసారు. తదనంతరం కొంతకాలం టాక్స్ కన్సల్టెంట్ గా పనిచేసి. ఆ వృత్తిని వదిలేసి 1982 లో నిజామాబాద్ చేరి లా ప్రాక్టీసు మొదలుపెట్టారు. అనేక ఉద్యమ కేసులను ఉచితంగా వాదించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా విద్యార్థులపై పెట్టిన కేసులను ఉచితంగా వాదించి ఉద్యమానికి సహకారంగా ఉన్నారు. దేశంలోనే చరిత్ర కెక్కిన సంఘటన ఆయన లాయర్ గా మూడు పోలీసు ఎన్కౌంటర్ లలో పోలీసు లపై , ప్రభుత్వం పై కేసు లను వేసి గెలిచి న్యాయస్థానం తీర్పుతో బాధితులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించారు. మరొక వ్యక్తిని దొంగతనం కేసులో పట్టుకొని పోలీసులు బూటకపు ఎన్కౌంటర్ చేస్తే బాధితుల తరపున కేసు వాదించి గెలిచారు. లక్ష రూపాయలు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇస్తే, ప్రభుత్వం పై కోర్టు కు వెళ్ళినా అక్కడా గెలిచి బాధితులకు పరిహారం అందేలా చేశారు. ద్వారకా నగర్ నిజామాబాద్ గుడిసె వాసుల పట్టాల కోసం వారి తరపున కేసులు వాదించి గెలిచారు. శ్రామిక నగర్ గూడెం భూముల పట్టాల కోసం కేసు వేసి గెలిచారు. కోటగల్లి వాసుల పక్కా ఇళ్ల పోరాటంలో వారికి మద్దతు తెలిపి, కేసు వేసి పట్టాల సాధనలో ముఖ్య పాత్ర పోషించారు.

**కేసులు వాదించటంలో అందె వేసిన చెయ్యి.**

వాదించిన చాలా కేసులు తన అపార ప్రతిభతో గెలిచారు. తన



ప్రతిభకు కోర్టు లో ప్రభుత్వ ప్లీడరు గా అవకాశం వచ్చినా తిరస్కరించి నేను నిరంతరం బాధితుల తరపున వాదిస్తానని అన్నారు. తన వృత్తి తో పాటు నిరంతరం ప్రజా ఉద్యమాలకు సహకరిస్తూ వచ్చారు. అందులో భాగంగా హక్కుల ఉద్యమంలో పని చేశారు. పౌరహక్కుల సంఘం లో చేరి జిల్లా అధ్యక్షులు గా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా 1983 నుంచి 96 వరకు పని చేసారు. మరో హక్కుల నేత బాలగోపాల్ గారితో కలిసి 2004 నుంచి మానవహక్కుల వేదికలో భాగస్వామ్యం అయ్యి రాష్ట్ర అధ్యక్షులుగా ఎదిగారు. తెలంగాణ రాష్ట్ర మొదటి అధ్యక్షుడిగా 2019 నుంచి పనిచేసి 2023 లో రిలీవ్ అయ్యారు. హక్కుల హననం జరిగిన ప్రతి చోటా నిజనిర్ధారణ చేసి రిపోర్ట్ లు రాశారు. నిజామాబాద్ లో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ స్మృతిలో ఏర్పాటు చేసిన ట్రస్ట్ కి మేనేజింగ్ ట్రస్టీగా ఉన్నారు. అనేక పత్రికలకు వ్యాసాలు, పుస్తకాలు రాశారు. అనేక ప్రజా సంఘాల కార్యకర్తలకు తరగతులు బోధించారు. తెలంగాణ యూనివర్సిటీ లో మొదటితరం న్యాయశాస్త్ర విద్యార్థులకు తరగతులు బోధించారు.

నిజామాబాద్ లో మెడికల్ కళాశాలకు పార్థివ దేహాలను ఇవ్వటంలోనూ, అవయవ దానం చేయించటంలోనూ ముఖ్య పాత్ర పోషించారు. అనువాదంలో తను దిట్ట. అనేక రచనలు చేశారు. తన రచనలు పదునైనవి మరియు అచ్చ తెలుగు భాష లోనూ, ఇంగ్లీష్ భాషలోనూ చాలా పరిజ్ఞానం ఉంది.

**గొర్రెపాటి ముఖ్యమైన రచనలు:**

1.ఆచరణలో గతి తర్కం(డిడి కోశాంబి రాసింది తెలుగు అనువాదం), 2. కార్మిక చట్టాలు, 3. ఆధునిక చైనా విప్లవం, 4. విశ్వమానవ హక్కుల ప్రకటన (తెలుగు సేత), 5. జాతీయత లేని జాతీయ కాంగ్రెస్ – తెలుగు అనువాదం.

**భౌతిక కాయాన్ని సందర్శించిన ప్రముఖులు.**

మాధవరావు భౌతిక కాయాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి టీ.శ్రీనివాస్, ఫ్యామిలి కోర్టు జడ్జి ఆశ లత, ఎక్సైజ్ కోర్టు జడ్జి చైతన్య అంగరి, రెండవ అదనపు జడ్జి పి.శ్రీనివాస్
నిజమాబాద్, కామారెడ్డి, ఆర్మూర్, బోధన్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు జగన్ గౌడ్, వసంత్ రావు,
రాజేశ్వర్, ఆకుల రమేశ్, వామపక్ష పార్టీల నాయకులు, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు,
స్నేహితులు, బంధువులు సందర్శించారు. సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, వేల్పూరు భూమయ్య, పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, సరిత పిట్ల, అరుణ, ఎల్ బి రవి, శివ, రమేష్ , గౌతం ఘనంగా నివాళులు అర్పించారు. మాధవరావు మరణం మానవ హక్కుల ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.

## కామారెడ్డి మిస్టరీ డెత్స్ కేసు..



కామారెడ్డి ముగ్గురి మిస్టరీ డెత్స్ కేసులో పోలీసులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులు, ఎటువంటి ఆధారాలు లేకపోవటంతో కేసును చేధించటం వారికి సవాల్‌గా మారింది. కాగా.. ఈ కేసులో పోలీసులకు ఓ క్లూ దొరికినట్లు తెలిసింది. శ్రుతి నిఖిల్ మధ్య సూసైడ్ అంశంపై చాటింగ్ జరిగినట్లు సమాచారం. అయితే వీరిద్దరికి ఎస్సై సాయి కుమార్‌కు మధ్య సంబంధం ఏంటనేది ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది. కామారెడ్డి మిస్టరీ డెత్స్ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, లేడీ కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేటకు చెందిన యువకుడు నిఖిల్ రెండ్రోజుల క్రితం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో శవాలై తేలిన సంగతి తెలిసిందే. ఈ ముగ్గురు నీళ్లలో మునగడంతోనే చనిపోయినట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంది. నీటలో ఊపిరాడక మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ముగ్గురి శరీరాలపై ఎటువంటి గాయాలు లేవని పోస్టుమార్టం నివేదికల్లో వెల్లడైనట్లు తెలిసింది. అయితే, ముగ్గురూ కలిసే చనిపోయారా? లేకుంటే ఒకరు సూసైడ్‌కు ప్రయత్నిస్తే కాపాడేందుకు యత్నించి మిగిలిన ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారా..? అనే విషయంపై పోలీసులు విచారణ ప్రారంభించారు. చెరువు కట్టపై దొరికిన సెల్‌ఫోన్లే ఈ కేసులో కీలకంగా మారాయి. ముగ్గురి సెల్‌ఫోన్లు ఈనెల 25న మధ్యాహ్నం 1.26 గంటలకు స్విచాఫ్ అయినట్లు నిర్ధారించారు. అదే సమయంలో నీటిలో మునిగి చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. వారి కాల్‌డేటా, వాట్సప్ చాటింగ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. శ్రుతి, నిఖిల్‌ల మధ్య సూసైడ్‌పై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. 'నేను సూసైడ్ చేసుకుంటాననంటే... నేను చేసుకుంటానని.. కాదు కాదు ఇద్దరం కలిసే చేసుకుందాం' అంటూ ఇరువురి మధ్య ఆత్మహత్యపై చాటింగ్ ఉన్నట్లు సమాచారం. వీరిద్దరూ ఎస్సై సాయి కుమార్‌తోనూ పలు విషయాలపై చర్చించినట్లు తెలిసింది.

ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులు, కీలక ఆధారాలు లేకపోవడంతో సాంకేతికత సాయంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. భిక్కనూరు పీఎస్ నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వరకు దారి పొడవున ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు సేకరించారు. ఎస్సై సాయి కుమార్ చెందిన మూడు సెల్‌ఫోన్లలో రెండు అన్‌లాక్ కాలేదని వెల్లడించారు. అన్‌లాక్ అయిన ఫోన్‌లోని వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2018 బ్యాచ్ పోలీసుల నుంచి ఎస్సై సాయికుమార్ నడవడికపై కూడా వివరాలు సేకరిస్తున్నారు. ఆయన భార్య మహాలక్ష్మి, తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు. శ్రుతి, నిఖిల్‌ల తల్లిదండ్రులు, బంధువులతోనూ పోలీసులు మాట్లాడనున్నారు. ఇదిలా ఉండగా.. పోలీసులు శుక్రవారం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపట్టారు. నేడు మరోసారి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయాలని నిర్ణయించారు. త్వరలోనే వారి సూసైడ్‌ల వెనకున్న మిస్టరీని చేధిస్తామని పోలీసులు తెలిపారు.

## 'నాకేం సంబంధం లేదు'..

తెలంగాణలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఫార్ములా ఈ–రేసు కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఏసీబీ పేర్కొనగా.. ఈడీ కూడా రంగంలో దిగి నోటీసులు జారీ చేసింది. అయితే.. తనపై పెట్టిన కేసులు కొట్టేయాలంటూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించగా.. ఏసీబీ కౌంటర్ పిటిషన్ మీద స్పందిస్తూ.. అఫిడవిట్ సమర్పించారు. ఇందులో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణలో సంచలనంగా మారిన ఫార్ములా ఈ–రేసు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ1గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను పేర్కొనగా.. ఏసీబీతో పాటు ఈడీ కూడా రంగంలో దిగటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈడీ ఎంటరవటమే కాదు.. కేటీఆర్‌కు నోటీసులు కూడా జారీ చేయటం గమనార్హం. అయితే.. కేటీఆర్ మీద పలు సెక్షన్ల కింద ఏసీబీ కేసులు నమోదు చేయగా.. హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే.. ఈ పిటిషన్ మీద డిసెంబర్ 27న హైకోర్టు విచారణ చేపట్టగా బుధవారం



(డిసెంబర్ 31) వరకు అరెస్టు చేయొద్దని న్యాయస్థానం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలోనే.. కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. ఏసీబీ దాఖలు చేసిన కౌంటర్‌పై స్పందిస్తూ.. హైకోర్టులో కేటీఆర్ అఫిడవిట్ సమర్పించారు.

ఫార్ములా ఈ–రేసులో ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపుతో తనకు ఏమాత్రం సంబంధం లేదంటూ కేటీఆర్ వెల్లడించినట్టు తెలుస్తోంది. ఒప్పందాల అమలులో విధానపరమైన అంశాలను చూసే బాధ్యత.. మంత్రిగా తనది కాదని కేటీఆర్ వివరించారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులపై అనుమతులకు సంబంధించిన అంశాన్ని సంబంధిత బ్యాంకులే చూసుకోవాలని వివరణ ఇచ్చారు. ఫార్ములా ఈ–కార్ రేస్‌కు ప్రమోట్ చేసే ముందు చెల్లింపులకు సంబంధించి లీగల్ అంశాలు హెచ్ఎండీఏ సంస్థ పరిగణలో ఉంటాయన్నారు. మరోవైపు.. రూ.10 కోట్లు దాటిన చెల్లింపులకు కేబినెట్ అనుమతి తీసుకోవాలని హెచ్ఎండీఏ నిబంధనల్లో లేదని కేటీఆర్ పేర్కొన్నారు. నగర, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా తనకు సంబంధం లేదని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా ఈ– కారు రేస్ 10వ సీజన్ పోటీలు హైదరాబాద్‌లో జరగలేదని.. ఈ నేపథ్యంలో సంబంధిత సంస్థ నుంచి సొమ్ము రీఫండ్ కోరవచ్చని కేటీఆర్ అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. కాగా.. ఫార్ములా

ఈ–రేసు కేసులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కేసులో నిందితులు ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడ్డారంటూ అధికారులు పిటిషన్‌లో పేర్కొన్నా రు. అదేవిధంగా కేబినెట్ ఆమోదం, ఆర్థిక శాఖ అనుమతి లేకుం డానే విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేసినట్టుగా ఏసీబీ ఆరోపించింది. మరోవైపు అధికారులపై కేటీఆర్ ఒత్తిడి తీసుకొచ్చి.. స్వతంత్ర సంస్థ అయిన హెచ్ఎండీఏపై రూ.8 కోట్లు అదనపు భారం పడేలా చేశారని ఏసీబీ అధికారులు న్యాయస్థానానికి విన్నవించారు. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌కు విచారణ అర్హత లేదంటూ ఏసీబీ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది.

## హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లేవారికి గుడ్‌న్యూస్



జనవరి 9–13వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందు బాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ బస్సుల్లో అదనపు ఛార్జీలు లేవని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పెద్ద పండగ. ముఖ్యంగా ఏపీలో సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహిస్తారు. పిండి వంటలు, కోడి పందేలు, రంగు రంగుల వళ్లులు ఇలా చాలానే ఉంటాయి. వివిధ ప్రాంతాల్లో ఉపాధి నిమిత్తం వెళ్లినవారు స్వగ్రామాలకు చేరుకుంటారు. హైదరాబాద్ నగరంలోనూ చాలా మంది ఏపీ ప్రాంత వాసులుంటారు. వారందరూ సంక్రాంతి పండక్కి ఊరెళ్లేందుకు ప్లాన్లు చేసుకుంటారు. అందుకు ట్రైన్లు, బస్సులను ఆశ్రయిస్తుంటారు. ఇప్పటికే ట్రైన్లలో రిజర్వేషన్లు పూర్తయినట్లు తెలిసింది. ఇక బస్సుల్లో వెళ్దామంటే ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. తెలంగాణ ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నా.. అవి పరిమితంగానే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి ఏపీకి సంక్రాంతి పండక్కి వెళ్లేవారికి ఏపీఎస్ ఆర్టీసీ తీపి కబురు చెప్పింది. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ నుంచి ఏపీకి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ప్రయాణికుల కోసం 2,400 ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య రెగ్యులర్ సర్వీస్ బస్సులను నడుపుతున్నామని.. వాటికి ఇవి అదనమని చెప్పారు. ఇక మరో తీపి కబురు కూడా చెప్పారు. ఈ స్పెషల్ బస్సుల్లో ఎటువంటి అదనపు ఛార్జీలు ఉండవన్నారు. రెగ్యులర్ బస్సుల్లో ఉండే ఛార్జీలే ఈ ప్రత్యేక బస్సుల్లోనూ ఉంటాయని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలోని ఎంజీబీఎస్‌లో రద్దీని తగ్గించేందుకు జనవరి 10–12వ తేదీ వరకు కొన్ని మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, మాచర్ల, అనంతపురం, చిత్తూరు వైపు వెళ్లే రెగ్యులర్, స్పెషల్ బస్సుల్ని ఎంజీబీఎస్‌కు ఎదురుగా ఉన్న పాత సీబీఎస్ గౌలిగూడ నుంచి నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రైవేటు బస్సులను ఆశ్రయించి జేబులకు చిల్లు పెట్టుకోకుండా.. సురక్షితమైన ప్రయాణం కోసం ఏపీఎస్ ఆర్టీసీ బస్సులను ఆశ్రయించాలని సూచించారు.

## సివంగిలా ఫైట్ చేసిన యువతి

ప్రస్తుత సమాజంలో ఆడ పిల్లలకు రక్షణ లేకుండా పోతుంది. ఎక్కడికెళ్లినా వారికి వేధింపులు ఆగటం లేదు. కొందరు ఆడపిల్లలు ప్రతిఘటించి వేధింపులకు గురి చేసిన మృగాలపై తిరగబడతున్నారు. అటువంటి ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'రీల్ కాదు రియల్.. ఆడపిల్ల ఇలా ఉండాలి' అనే క్యాప్షన్‌తో వైరల్ చేస్తున్నారు. అందులో నిజమెంతో ఇప్పుడు తెలుసుకుందాం.

ఓ యువతి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో కొందరు యువకులు ఆమెను వేధింపులకు గురి చేస్తారు. బ్యాగ్ లాక్కొని టీజ్ చేస్తారు. దీంతో రెచ్చిపోయిన ఆ యువతి సివంగిలా ఫైట్ చేస్తుంది. ఐదుగురు యువకుల్ని చితక్కొట్టి తన బ్యాగ్ అక్కడ్నుంచి తీసుకొని వెళ్లిపోతుంది. అందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ కాగా.. అందులో నిజమెంతో ఇప్పుడు తెలుసుకుందాం. ఒక యువతిని కొందరు యువకులు వేధిస్తారు. దీంతో ప్రతిఘటించిన యువతి వారిపై దాడి చేసింది. సివంగిలా ఫేట్ చేస్తుంది. దీంతో ఆ వీడియోను కొందరు వైరల్ చేస్తున్నారు. 'రీల్ కాదు రియల్.. ఆడపిల్ల ఇలా ఉండాలి' అని క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. అయితే వైరల్ అవుతున్న వీడియో నిజం కాదు. ఇది ఒక స్క్రిప్టెడ్ వీడియో. నిజమైన సంఘటన కాదు. దీన్ని క్యాంపస్ యూనివర్స్ క్యాస్కేడ్స్ అనే ఒక ఫ్రెంచ్ స్టంట్ టీమ్ వాళ్లు కొరియోగ్రాఫ్ చేసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. కాబట్టి రియల్ ఫైట్ అని వైరల్ అవుతున్న పోస్టు తప్పు.